క్లుప్తంగా

ఆర్థిక భరోసా అందజేత



సాయం అందిస్తున్న శ్రీనివాస్ రెడ్డి

చొప్పదండి: గామా ఫౌండేషన్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో పట్టణంలోని 130 నిరుపేద కుటుంబాలకు సోమవారం ఆర్థికభరోసా కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎంపీపీ వల్లాల కృష్ణహరి నిత్యావసర సరుకులు, నగదు అందించారు. కార్యక్రమంలో పెరుమాండ్ల గంగయ్యగౌడ్, ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాస్, సురేశ్, రాకేశ్, రాజశేఖర్, కైలాసపతి, వెంకటేశం, ఆంజనేయులు, సాయికృష్ణ, రాజేశం, రమణ, లింగమూర్తి, శ్రీనివాస్, వినయ్‌కుమార్ పాల్గొన్నారు.

విద్యుత్ సిబ్బంది పొలం బాట

వీణవంక: మండలంలోని చల్లూరు గ్రామంలో విద్యుత్ అధికారులు పొలంబాట చేపట్టారు. విద్యుత్ ప్రమాదాల నివారణ, కెపాసిటర్ల వల్ల కలిగే ప్రయోజనాలు, ఇతర అంశాలపై డీఈ ఉపేందర్ రైతులకు అవగాహన కల్పించారు. విద్యుత్‌కు సంబంధించి ఎటువంటి సమస్యలున్నా తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏడీఈ రాజేందర్, ఏఈ శ్రీనివాస్, సిబ్బంది ఉన్నారు.

విద్యార్థులు సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలి



మాట్లాడుతున్న అసిస్టెంట్ ప్రొఫెసర్ ప్రభాకర్

చొప్పదండి: సాధించాలనే పట్టుదల ఉంటే విజయం బానిస అవుతుందని, అపజయాలు విజయానికి నాంది అని ఎస్ఆర్ఆర్ పీజీ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ బెస్తపు ప్రభాకర్ అన్నారు. పట్టణంలోని సాంఘిక, సంక్షేమ గురుకుల బాలికల విద్యాలయంలో విద్యార్థుల లక్ష్య సాధన అంశంపై ఏర్పాటు చేసిన అవగాహన సమావేశంలో మాట్లాడారు. విద్యార్థులు ప్రణాళికతో సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ పోటీ ప్రపంచంలో రాణించాలని కోరారు. విద్యార్థి దశ నుంచి పుస్తక పఠనంపై ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. విద్యార్థులు ఉన్నతస్థాయికి ఎదిగినప్పుడే తల్లిదండ్రులు, గురువులకు ఆనందంగా ఉంటుందన్నారు. అనంతరం గురుకుల సిబ్బంది ఆయనను సన్మానించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ స్వాతి, వైస్ ప్రిన్సిపాల్ పద్మజ, రత్న, రాణి, అలివేలు పాల్గొన్నారు.

కెరీర్ గైడెన్స్ వర్క్‌షాపు



కెరీర్ గైడెన్స్ పుస్తకాలతో విద్యార్థులు

చిగురుమామిడి: మండలంలోని చిన్నముల్కనూర్ ఆదర్శపాఠశాల 9, 10, ఇంటర్ విద్యార్థులకు కెరీర్ గైడెన్స్‌లో భాగంగా సోమవారం వర్క్‌షాపు నిర్వహించారు. ఎంసీఎంఎఫ్, బోధ్ బ్రిడ్జి చెన్నై ఆధ్వర్యంలో ఇంట్రస్ట్ ఇన్వెంటరీ పరీక్ష నిర్వహించారు. నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు ఉపాధిఅవకాశాలను ఎలా పొందాలి, ప్రొఫెషనల్, ఒకేషనల్ కోర్సుల గురించి వివరించారు. బోధ్ బ్రిడ్జి ఎడ్యుకేషనల్ సర్వీసెస్ సంస్థ సీఈవో బాలరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ హర్జిత్ కౌర్, గైడ్ టీచర్లు వి. ముక్తిప్రసాద్, బి.శైలజ అధ్యాపకులు పాల్గొన్నారు.

మాజీ ఎంపీటీసీ హఠాన్మరణం



భారతి(ఫైల్)

తిమ్మాపూర్: నుస్తులాపూర్ సొసైటీ చైర్మన్ గుజ్జుల రవీందర్‌రెడ్డి సతీమణి, రామకృష్ణకాలనీ మాజీ ఎంపీటీసీ సభ్యురాలు గుజ్జుల భారతి సోమవారం హఠాన్మరణం చెందారు. ఆదివారం సాయంత్రం స్వల్ప అనారోగ్యానికి గురికాగా కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తీసుకెళ్లారు. పరిస్థితి విషమించగా హైదరాబాద్‌కు తరలించి చికిత్స అందిస్తుండగా మృతిచెందారు. జ్యోతిష్మతి కళాశాల చైర్మన్ జువ్వాడి సాగర్‌రావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రావుల రమేశ్, వైస్ ఎంపీపీ వీరారెడ్డి, కేడీసీసీ మాజీ డైరెక్టర్ కేతిరెడ్డి దేవేందర్‌రెడ్డి, నాయకులు జగన్, నాగేశ్వరరెడ్డి, అంజయ్య, రాజిరెడ్డి, సంపత్‌రెడ్డి, పద్మ పరామర్శించారు.

చెక్కు అందజేత

గన్నేరువరం: మండల కేంద్రానికి చెందిన పలువురికి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు మంజూరయ్యాయి. సోమవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. పార్టీ మండల అధ్యక్షుడు ఉపేందర్‌రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి, డీసీసీ కార్యదర్శి సునీల్, ఎస్సీ, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు అనిల్, చంద్రారెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నవీన్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రవి, యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి అనిల్, నాయకులు పాల్గొన్నారు.

అధ్వానంగా అంతర్గత రోడ్లు

- గుంతలు, దుమ్ముతో తప్పని తిప్పలు
- మరమ్మతులు, బీటీరోడ్లకు నిధులు మంజూరు చేయాలని కోరుతున్న ఆయా గ్రామాల ప్రజలు



మెట్‌పల్లి-గుడాటిపల్లి గ్రామాల మధ్య మట్టిరోడ్డు

శంకరపట్నం: మండలంలోని అంతర్గత రోడ్లు అధ్వానంగా తయారయ్యాయి. గుంతలు ఏర్పడటంతో వాహనదారులు, ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. వర్షాకాలంలో మట్టిరోడ్లపై గుంతల్లో నీరు నిలుస్తుంటే శీతాకాలం, వేసవికాలంలో వాహనాల రాకపోకలతో దుమ్ములేస్తుండటంతో అవస్థలు పడుతున్నారు. గతంలో గుంతలను పూడ్చేందుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసేది. కొన్నేళ్లుగా నిధులు మంజూరు కాకపోవడంతో పలువురు శ్రమదానంతో గుంతలను పూడ్చేస్తున్నారు. మెట్‌పల్లి- గుడాటిపల్లి, ఇప్పలపల్లి-కరీంపేట, రాజాపూర్- ఆముదాలపల్లి, కేశవపట్నం- పాపయ్యపల్లి గ్రామాల మధ్య రోడ్లపై రైతులు ట్రాక్టర్లలో పొలాలకు ఎరువులు, పండిన పంటలను మార్కెట్‌కు తరలిస్తుంటారు. రోడ్లు సరిగా లేక పొలాల వద్దకు వెళ్లేందుకు రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం నిధులు మంజూరు చేసి మరమ్మతులు చేయిస్తే ఇబ్బందులు తీరుతాయి.

బీటీ రోడ్డు వేయాలి



మెట్‌పల్లి నుంచి గుడాటిపల్లి వరకు బీటీ రోడ్డు వేస్తే పంటపొలాల వద్దకు వెళ్లే రైతులకు ఉపయోగకరంగా ఉంటుంది. గ్రామస్తులు గుడాటిపల్లి మీదుగా మండల కేంద్రానికి వెళ్తుంటారు. బీటీరోడ్డు వేస్తే బురద, దుమ్ము బాధలు ఉండవు.
– వంతడ్పుల సతీశ్, మెట్‌పల్లి

ఇబ్బందులుపడుతున్నారు



పొలాలకాడికి పోయే అంతర్గత రోడ్డు గుంతలు పడటంతో ట్రాక్టర్లు, ఆటోలు నడిపే డ్రైవర్లు ఇబ్బందులు పడతున్నారు. రాజాపూర్- ఆముదాలపల్లి రోడ్డుపై గుంతలు పూడ్చాలి. అంతర్గత రోడ్లకు ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలి.
– రవి, రాజాపూర్



శంకరపట్నం: మండలంలోని కేశవపట్నంలో సాగునీరు వృథాగా రోడ్డుపై పారుతోంది. కాలువలో చెత్త పేరుకుపోవడంతో సాగునీరు వచ్చి రోడ్డుమీద చేరుతోంది. అధికారులు చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
కవిత, ఎస్సారెస్పీ డీఈ సెల్‌నంబరు: 91778 12458

మా ఫోన్ నంబర్లు: 9393557752, 9848408781, 8790144227



మత్స్యగిరీంద్రస్వామి జాతర పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ

ప్రజల భాగస్వామ్యంతోనే అభివృద్ధి

ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ
పారువెల్లలో సీసీరోడ్డు పనుల ప్రారంభం

గన్నేరువరం: గ్రామాలాభివృద్ధే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. మండలంలోని పారువెల్ల గ్రామంలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం కింద రూ.10 లక్షలతో చేపడుతున్న సీసీరోడ్డు పనులకు సోమవారం శంకుస్థాపన చేశారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపరచడం, ప్రజల జీవన ప్రమాణాలను పెంచడమే ధ్యేయమని, నిధులను పారదర్శకంగా వినియోగిస్తూ పనులను అత్యుత్తమంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని, ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముస్కు ఉపేందర్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి అల్లూరి శ్రీనాథ్‌రెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు అనిల్, గ్రామశాఖ అధ్యక్షుడు రాజయ్య, లీగల్ సెల్ కన్వీనర్ శ్రీకాంత్, ఉపాధ్యక్షుడు మల్లికార్జున్, మాజీ సర్పంచ్ దేవయ్య, రాంరెడ్డి, వేణు, నర్సింహారెడ్డి, రామయ్య, లస్మయ్య, శేఖర్, ముత్యంరెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

జాతర పోస్టర్ ఆవిష్కరణ

శంకరపట్నం: మండలంలోని కొత్తగట్టు మత్స్యగిరీంద్రస్వామి జాతర పోస్టర్‌ను సోమవారం ఎమ్మెల్యే కవ్వంపల్లి ఆవిష్కరించారు. ఆలయ అర్చకులు శేషం మురళీధరాచార్యులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు చేశారు. గుట్టపై నిర్మించిన కల్యాణ మండపాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ బత్తిని శ్రీనివాస్‌గౌడ్, ఆలయ చైర్మన్ మల్లారెడ్డి, ఈవో సుధాకర్, మార్కెట్ వైస్ చైర్మన్ తిరుపతి, బస్వయ్య, రాజిరెడ్డి, ధర్మకర్తలు పాల్గొన్నారు.

హుజూరాబాద్ మున్సిపల్ ప్రత్యేకాధికారిగా ప్రఫుల్ దేశాయి



శుభాకాంక్షలు తెలుపుతున్న కమిషనర్ సమ్మయ్య

హుజూరాబాద్: హుజూరాబాద్ మున్సిపాలిటీ ప్రత్యేక అధికారిగా అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్‌ని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు సోమవారం మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక అధికారిగా బాధ్యతలు స్వీకరించారు. ప్రఫుల్ దేశాయికి మున్సిపల్ కమిషనర్ సల్వాది సమ్మయ్య ఘన స్వాగతం పలికారు.

బీఆర్ఎస్ మానకొండూర్ అధికార ప్రతినిధిగా సంపత్



నియామకపత్రం అందిస్తున్న రసమయి

తిమ్మాపూర్: బీఆర్ఎస్ మానకొండూర్ నియోజకవర్గ అధికార ప్రతినిధిగా తిమ్మాపూర్ మండలం మొగిలిపాలెం గ్రామానికి చెందిన వంతడుపుల సంపత్ నియామకమయ్యారు. మానకొండూరు మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, పార్టీ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు, మాజీ ఎమ్మెల్సీ నారదాస్ లక్ష్మణ్‌రావు చేతుల మీదుగా నియామకపత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా సంపత్ మాట్లాడుతూ.. నమ్మకంతో అధికార ప్రతినిధి బాధ్యతలు అప్పగించిన పార్టీ మండల అధ్యక్షుడు రావుల రమేశ్, మాజీ ఎంపీపీ కేతిరెడ్డి వనితాదేవేందర్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ ఇనుకొండ శైలజ జితేందర్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు ఉల్లెంగుల ఏకానందం, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ పాశం అశోక్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి కోసం కృషి చేస్తానని తెలిపారు.

ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం కావొద్దు

చిగురుమామిడి: చిగురుమామిడి శివారులోని పాంబండ వద్ద ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం కాకుండా చర్యలు తీసుకోవాలని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తాల్ల నరేశ్ కరీంనగర్ ఆర్డీవో మహేశ్వర్‌కు విజ్ఞప్తి చేశారు. సోమవారం చిగురుమామిడి తహసీల్దార్ కార్యాలయంలో ఆర్డీవోకు వినతిపత్రం సమర్పించారు. ప్రభుత్వ భూమిలో పాతిన హద్దు రాళ్లను తక్షణమే తొలగించాలని తహసీల్దార్ రమేశ్‌ను ఆదేశించారు. ప్రభుత్వ భూములు కాపాడతామని హామీ ఇచ్చారు. ఇక్కడ పనిచేస్తున్న ఆర్ఐని కావాలని కొందరు కుట్రపూరితంగా బదిలీ చేయించారని, రెండేళ్లు పూర్తికాకుండా బదిలీచేయడం అన్యాయమన్నారు. తహసీల్దార్‌కు తెలియకుండా ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్లు జారీ విషయంపై పూర్తిస్థాయి విచారణ జరపాలని ఆర్డీవోను కోరారు.

భూ నిర్వాసితులకు మేలు చేస్తాం

గౌరవెల్లి రిజర్వాయర్ కాలువల కింద భూములు కోల్పోతున్న రైతులకు మేలు చేసేందుకు గ్రామసభలు నిర్వహిస్తున్నామని ఆర్డీఓ మహేశ్వర్ అన్నారు. చిగురుమామిడి రైతువేదికలో భూసేకరణ రెండో విడత గ్రామసభలు నిర్వహించారు. భూములు కోల్పోతున్న రైతులు పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్, జిరాక్స్‌లు ఫొటోలు అందించాలని, అభ్యంతరాలుంటే తెలియజేయాలని కోరా రు. హుస్నాబాద్ వ్యవసాయమార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, తహసీల్దార్ ఎం రమేశ్, నాయబ్ తహసీల్దార్ స్వరూపరాణి, ఆర్ఐలు అరవింద్‌కుమార్, తారారాణి పలువురు అధికారులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ రైతుల పక్షపాతి

ఇల్లందకుంట: కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతి అని తెలంగాణ సీడ్ సర్టిఫికేషన్ డైరెక్టర్ ఎక్కటి సంజీవరెడ్డి అన్నారు. ప్రభుత్వం పెట్టుబడి సాయం కోసం రైతు భరోసా పథకం కింద రైతుల ఖాతాల్లో డబ్బులు జమచేసిందన్నారు. 26న మండలంలోని భోగంపాడు గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసి గ్రామంలో ని 238 మంది రైతులకు రూ.32,17,200 ఖాతాల్లో జమ చేసిందన్నారు. రైతుభరోసా రాని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరంలేదని త్వరలో ప్రభుత్వం మంజూరు చేస్తుందని తెలిపారు.

ఇళ్ల స్థలాల కేటాయింపునకు కృషి



తిరుపతిరెడ్డికి వినతిపత్రం ఇస్తున్న జర్నలిస్టులు

చిగురుమామిడి: మండలంలో అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కేటాయింపునకు తనవంతు కృషిచేస్తానని హుస్నాబాద్ వ్యవసాయమార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి హామీ ఇచ్చారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో చిగురుమామిడి ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు చిట్టంపల్లి శ్రీనివాస్, ప్రధానకార్యదర్శి రాకం కరుణాకర్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు తిరుపతిరెడ్డికి వినతిపత్రం సమర్పించారు. రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్తానన్నారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో ప్రెస్‌క్లబ్ గౌరవ అధ్యక్షుడు బాలయ్య, ఉపాధ్యక్షుడు రవీందర్, కార్యవర్గ సభ్యుడు దాసు, మాజీ సర్పంచ్ శ్రీమూర్తి రమేశ్, కాంగ్రెస్‌పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు పూదరి వేణుగోపాల్, ఎనగందుల లక్ష్మణ్ పలువురు ఉన్నారు.

అణగారిన వర్గాల కోసం అలుపెరగని పోరాటం



క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

చిగురుమామిడి: మండల కేంద్రంలో పద్మశ్రీ అవార్డు గ్రహీత, ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ చిత్రపటానికి సోమవారం క్షీరాభిషేకం చేశారు. ఎమ్మార్పీఎస్ మండలశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ లింగాల సాయన్న, నాయకులు కాత మల్లయ్య, ఆదిమల్లయ్య, బోయిని శ్రీనివాస్, ఏదెల్లి సంపత్, మట్టెల లక్ష్మణ్, జిల్లెల్ల రమేశ్, వెంకటస్వామి, బత్తుల చంద్రమౌళి, గాదెపాక రవీందర్, కొమ్ముల భాస్కర్, గడిపే కొంరయ్య పలువురు పాల్గొన్నారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఫిబ్రవరి 7న నిర్వహించే చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

వీణవంక: మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మోరె అరుణ్ ఆధ్వర్యంలో మంద కృష్ణ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. అణగారిన వర్గాల కోసం సుదీర్ఘంగా అలుపెరగని పోరాటం చేస్తున్న మంద కృష్ణకు పద్మశ్రీ రావడం మాదిగ జాతికి గర్వకారణమని కొనియాడారు. కార్యక్రమంలో ఎంఎస్పీ జిల్లా కార్యదర్శి అంబాల మధునయ్య, కండె మహేందర్, పర్లపల్లి తిరుపతి, మారముల్ల ప్రభు, మహంకాళి శ్రీనివాస్, మోరె సారయ్య, అంబాల నరసయ్య, తదితరులున్నారు.

క్షీరాభిషేకం



క్షీరాభిషేకం చేస్తున్న ఇప్పలపల్లి గ్రామస్తులు

శంకరపట్నం: ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్‌కార్డులు, రైతుభరోసా పథకాలకు సంబంధించి మంజూరు పత్రాలు పొందిన ఇప్పలపల్లి గ్రామస్తులు సోమవారం సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు.

అక్రమ ఇటుకబట్టీలపై చర్యలు చేపట్టాలి

- కలెక్టర్‌కు ఇరుకుల్ల గ్రామస్తుల విజ్ఞప్తి

కరీంనగర్‌రూరల్: కరీంనగర్ మండలం ఇరుకుల్లలో అక్రమంగా నిర్వహిస్తున్న ఇటుక బట్టీలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం ప్రజావాణిలో కలెక్టర్ పమేలా సత్పతిని కలిసి గ్రామస్తుడు కాశిపాక రాకేశ్ వినతిపత్రం సమర్పించారు. ఐదేళ్ల నుంచి కరీంనగర్‌కు చెందిన వ్యక్తి ఎలాంటి అనుమతులు లేకుండానే ఇటుకబట్టీ నిర్వహించడంతోపాటు రైతుబంధు డబ్బులు తీసుకుంటున్నట్లు తెలిపారు. కొత్తగా మరో చోట ఇటుకబట్టీ ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. అక్రమ ఇటుకబట్టీలపై సమగ్ర విచారణ జరిపించాలని కోరారు.

ప్రభుత్వ భూమి ఆక్రమణపై ఫిర్యాదు

కరీంనగర్ మండలం బొమ్మకల్‌లోని సర్వేనం.765లో 10గుంటల ప్రభుత్వస్థలాన్ని ఆక్రమించి నిర్మాణాలు చేస్తున్న వారిపై చర్యలు చేపట్టాలని కోరుతూ దొమ్మాటి బాబు కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వభూమిగా పేర్కొంటూ ఏర్పాటు చేసిన బోర్డును తొలగించి రెవెన్యూ, పంచాయతీఅధికారుల అండదండలతో ఓ వ్యక్తి అక్రమ నిర్మాణాలు చేస్తున్నప్పటికీ ఎవరూ పట్టించుకోవడంలేదని తెలిపారు. విచారణ జరిపించి ఆక్రమణకు గురైన ప్రభుత్వభూమిని స్వాధీనం చేసుకోవాలని కోరారు.

మినీ సమ్మక్క జాతరకు ఏర్పాట్లు చేయాలి

బొమ్మకల్ శివారులోని సమ్మక్క జాతర నిర్వహణ బాధ్యతను గ్రామపంచాయతీకి అప్పగించాలని కోరుతూ ఎమ్మార్పీఎస్ నాయకులు గోష్కి శంకర్, గాలిపల్లి శ్రీనివాస్‌లు సోమవారం ప్రజావాణిలో ఆర్డీవో మహేశ్వర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. గతేడాది నిర్వహణతో గ్రామపంచాయతీకి రూ.లక్ష ఆదాయం వచ్చిందని తెలిపారు. వచ్చేనెల 12నుంచి 15వరకు జరిగే మినీ సమ్మక్క జాతర నిర్వహణను పంచాయతీకి అప్పగించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని కోరారు.

ఏఐఎస్ఎఫ్ నాయకుల ధర్నా

కరీంనగర్: సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధంగా ఉన్న యూజీసీ గైడ్‌లైన్స్‌ను వెనక్కి తీసుకోవాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రామరపు వెంకటేశ్, మచ్చ రమేశ్ డిమాండ్ చేశారు. రాష్ట్ర సమితి పిలుపు మేరకు సోమవారం ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి ఆధ్వర్యంలో శాతవాహన యూనివర్సిటీ ఎదుట ధర్నా నిర్వహించారు. ప్రశాంతంగా ఉన్న విశ్వవిద్యాలయాలు అశాంతికి నిలయాలుగా మారే ప్రమాదం ఉందని, యూనివర్సిటీలపై సంఘ్ పరివార్ కుట్రలు తిప్పికొట్టాలని అన్నారు. మతోన్మాద రాజకీయాలను ప్రోత్సహిస్తున్న యూజీసీని ప్రక్షాళన చేయాలని డిమాండ్ చేశారు. ఏఐఎస్ఎఫ్ ఉపాధ్యక్షుడు సాగర్, జిల్లా కోశాధికారి లద్దునూరి విష్ణు, నాయకులు మచ్చ పవన్, కళ్యాణ్, బోయిని విష్ణువర్ధన్, ప్రణీష్, మహేశ్, రంజిత్ పాల్గొన్నారు.

కేసు నమోదు

జమ్మికుంట: అకారణంగా దాడికి పాల్పడిన ఇద్దరిపై సోమవారం కేసు నమోదు చేశామని టౌన్ సీఐ వరంగంటి రవి తెలిపారు. పట్టణానికి చెందిన శీలం స్రవంతి అన్నావదినలు శీలం కుమారస్వామి, మోక్షతో కలిసి ఉంటోంది. ఈ నెల 13న అన్నావదినల దాడిలో గాయాలపాలైంది. బాధితురాలి ఫిర్యాదుతో కేసు నమోదు చేశామని సీఐ వివరించారు.

వ్యక్తి రిమాండ్

వీణవంక: మండల కేంద్రంలో నీల రమ్య అనే వివాహిత వరకట్న వేధింపులు భరించలేక ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకొన్న సంగతి తెలిసింది. సోమవారం ఆమె భర్త నీల సాయికిరణ్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై తోట తిరుపతి తెలిపారు.

ఏసీపీ విచారణ

జమ్మికుంట: జమ్మికుంట టౌన్ సీఐ వరగంటి రవిపై లంచం ఆరోపణలు చేసిన పట్టణానికి చెందిన సామాజిక కార్యకర్త షేక్ సాబీర్ అలీ సోమవారం హుజూరాబాద్ ఏసీపీ శ్రీనివాస్‌జి కార్యాలయంలో విచారణకు హాజరయ్యాడు. విచారణకు ముందు, తర్వాత విడుదల చేసిన వీడియో సామాజిక మాధ్యమాల్లో జోరుగా ప్రచారమైంది.

కేంద్ర నిధులపై రాష్ట్ర ప్రభుత్వం అసత్య ప్రచారం



మాట్లాడుతున్న రాజేందర్, శ్యామ్, తదితరులు

జమ్మికుంట: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు కేంద్రం నిధులు విడుదల చేస్తున్న క్రమంలో ప్రధాన మంత్రి ఆవాస్ యోజన, నూతన రేషన్ కార్డులపై ప్రధాని నరేంద్రమోదీ ఫొటో పెట్టకపోతే ఆందోళనలు తప్పవని బీజేపీ నాయకుడు ఆకుల రాజేందర్, జమ్మికుంట మాజీ జెడ్పీటీసీ శ్రీరామ్‌శ్యామ్ అన్నారు. సోమవారం పట్టణంలో విలేకర్లతో మాట్లాడారు. రాష్ట్రంలో ఆరుగ్యారంటీలు అమలు చేయకుండా కేంద్రం ఇస్తున్న నిధులను కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తున్నట్లు ప్రచారం చేసుకుంటుందని ఆరోపించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు సంపెల్లి సంపత్‌రావు పాల్గొన్నారు.

అన్ని గ్రామాలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలి

చొప్పదండి: అన్ని గ్రామాలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ డిమాండ్ చేశారు. బీజేపీ మండల అధ్యక్షుడు మొగిలి మహేశ్ అధ్యక్షతన సోమవారం నిర్వహించిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలను ఎంపిక చేసిన గ్రామాలకే పరిమితం చేయకుండా అన్ని గ్రామాలకు వర్తింపజేయాలని కోరారు. లబ్ధిదారుల ఎంపిక పత్రాలపై సీఎం, మంత్రులు, అధికారుల సంతకాలు లేకపోవడం శోచనీయమన్నారు. సమావేశంలో కోటేశ్, గొల్ల గట్టయ్య, గుంట రవి, సింగిరెడ్డి భూంరెడ్డి, వూకంటి నరసింహారెడ్డి, దొంతిసారపు సంపత్, ఎడ్ల సురేశ్, తాటికొండ కుమార్, కాదాసి అఖిల్, ఒల్లాజి వెంకటేశ్, వెంకటరమణారెడ్డి, మొగిలి సారయ్య, మేకల రాము, వేణుగోపాల్‌రావు పాల్గొన్నారు.

అల్పాహారం అందజేత

రామడుగు: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాల పదో విద్యార్థులకు రామడుగు సింగిల్ విండో చైర్మన్ వీర్ల వెంకటేశ్వర్‌రావు అల్పాహారం అందజేశారు. పది పరీక్షలు ప్రారంభమయ్యే వరకు అల్పాహారం అందిస్తామన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం పద్మజ, టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

కృత్రిమకాలు అందజేత



జైపూర్‌ఫుట్ అమర్చిన ఆలయ ఫౌండేషన్ నిర్వాహకుడు

జమ్మికుంట: మండలంలోని సైదాబాద్ గ్రామానికి చెందిన హమాలీ కార్మికుడు బుర్ర అరుణ్‌గౌడ్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో ఎడమకాలు కోల్పోయాడు. ఆలయ ఫౌండేషన్ కోఆర్డినేటర్ గాదె గుణసాగర్‌ను సంప్రదించగా ఫౌండేషన్ మార్గదర్శకుడు, ఐఏఎస్ పరికిపండ్ల నరహరి చొరవతో శ్రీభగవాన్ మహావీర్ ట్రస్ట్ హైదరాబాద్ సౌజన్యంతో అరుణ్‌గౌడ్‌కు సోమవారం సుమారు రూ.30 వేల విలువగల జైపూర్‌ఫుట్ అందించారు. కుటుంబ సభ్యులు ఆలయ ఫౌండేషన్ నిర్వాహకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.